| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 45 | 101-DORNAKAL | DHARAMSOTH REDYA NAIK | -Nil- | -Nil- | CC No:641/10 2nd MM Court (Railway) Secunderabad conviction orders dated:09.08.2011 | U/s. 174"A" of Railway Act Obstruction of running Trains Imposed fine of Rs. 2000/- |
| 46 | 102-MAHABUBABAD | SHANKAR NAIK BANOTH | 1)FIR No:176 of 2008 P.S.Narsampet and on point of jurisdiction the above crime was transferred to police station Kazipet and re-registered as FIR No.95 of 2009 of P.S Kazipet IVth Additional Judicial First Class Magistrate, Hanumakonda CC No:649/2015<br>2)FIR No:81 of 2021 of Thripuraram CC No:329 of 2023 on the file of the Judicial First Class Magistrate, Nidamanoor | Hon'ble Court took cognizance U/s 417 of IPC Allegation of cheating<br>U/s.171-C, 171-F and 188 of IPC Allegation of undue influence during elections, disobedience to order duly promulgated by public servant | -Nil- | -Nil- |
| 47 | 104-PARAKAL | CHALLA DHARMA REDDY | 1)POR 4731/95,4732/95 FRO Mulugu SHO, Mulugu Warangal, AP Hon'ble JFCM Mulugu, Final Report not filed | U/s 20,44 AP Forest Act Sec(2) of Forest Conservation Act. Allegation of Illegal Quarrying collection of Stone and Moram. | -Nil- | -Nil- |
| 48 | 105-WARANGAL WEST | VINAY BHASKER DASYAM | -Nil- | -Nil- | CRLA No:321/2021 High Court of Telangana Conviction orders dated: 28.07.2021 | U/s 174(A) – 147 Railway Act Allegations of trespass on to the Railway track with banners and flags demanding for separate Telangana State Imposed a fine of Rs. 1000/- and Pending for adjudication before Hon'ble High Court |
| 49 | 106-WARANGAL EAST | NARENDER NANNAPUNENI | 1)Crime No:644/2023 PS A.J.Mills Colony, Warangal 1st ADDL.JFCM at Warangal<br>2)Crime No:482/2023 P.S.Inthezargunj, Warangal 1st ADDL.JFCM at Warangal | Sec.153,188,323, 506 r/w 149 IPC, 127,127(A) RPA,77(1)RP. Allegations of provocation disobedience, voluntarily causing hurt criminal intimidation unlawful assembly, disturbance, pricing of pamphlets and expenditure during elections.<br>Sec. 143, 188,290,341 r/w 149 IPC 133 OREURPA Allegation of conducting Election Rally without permission by violating election laws. | -Nil- | -Nil- |
| 50 | 107-WARDHANNAPET- | AROORI RAMESH | FIR NO:513/2018 SHO Subedari Police Station, Hanmakonda Cr.No.CC/3122/2018, III Addl.Junior Civil Judge, Judicial Magistrate of First Class Hanmakonda | U/s.188 of IPC Allegation of involving the Vehicle in which are campaigning without permission from the competent Authority. | -Nil- | -Nil- |
| 51 | 108-BHUPALPALLE | GANDRA VENKATA RAMANA REDDY | FIR No:119/2009 P.S. Bhupalpally, Jayashankar, Bhupalpally JFCM Bhupalpally (Charges are not framed) | 171(E), 171(F) and 188 IPC Offence of Bribery, undue influence and disobedience to order duly promulgated by public servant. | -Nil- | -Nil- |
| 52 | 110-PINAPAKA | KANTHA RAO REGA | P.O.R. No.46/3 Forest Range Officer Edulla Bayyaram Judical First Class Magistrate of Court at Manuguru | U/s.20(1) (c) (ii) (iii) (x) of AP Forest Act 1967 The Forest range officer has made false allegations and clearly mentioned the officence of the case as illegal damage of plants and illegal ploughing in R.F. Kalvala Nagaram | -Nil- | -Nil- |
| 53 | 112-KHAMMAM | AJAY KUMAR PUVVADA | FIR No:277/2014 PS:Khanapuram Haveli, Charges not framed since High court granted stay on 15.05.2014 in W.P.No:14519/2014 r/w W.P.M.P No:18032/2014 | 34(a) of A.P. Excise Act, 171(E), 188 IPC The flying squad of General Elections 2014 has leveled allegations against me stating that Liquor and cricket kits were found in M.E.S. Old Hostel and Hon'ble High Court has given stay for the same | -Nil- | -Nil- |
| 54 | 115-WYRA | BANOTH MADANLAL | FIR No.1056/2021 Kukatpally Police Station C.No:PRC-246/2022 Addl.Metropolitan Magistrate Medchal Malakajgiri | Sec.417,420,506,406,201 R/w 34 IPC Allegation of cheating criminal breach of trust, causing disappearance of evidence | -Nil- | -Nil- |
| 55 | 116-SATHUPALLE | SANDRA VENKATA VEERAIAH | 1.C.R.No:11/ACB/CR/1/2015 ACB City Range-1, Police Station, Hyderabad. CC No:15/2016 in C.R.No:11/ACB/CR/1/2015, The Hon'ble Principal Special Judge for SPE & ACB Cases, City Civil Court at Hyderabad<br>2.ECIR/HYZOI06/2018 Enforcement Directorate S.C.No.242 of in Cr.No.6 of 2018 before the Hon'ble Metropolitan Sessions Judge & cum-special Court, Criminal Cout AT:Nampally, Hyderabad | 12 of PC Act & 120b, 34 of IPC On representation of Mr.Elvis Stephenson anglo Indian Community, dated 28.05.2015 ACB, City Range-1, Hyderabad registered a case vide CR.No:11/ACB/CR/1/2015<br>45(1) 3, 4, 8 (5) of Prevention of Money Laundering Act. Basing on the allegation in CC No:15 of 2016, the Directorate of Enforcement, Hyderabad Zonal Office, registered a case for the offence under secton 3 of PMLA, 2002, in FileNo.ECIR/HYZ0/06/2018 against Sri A.Revanth Reddy & Others and investigation under the PMLA 2002, was initiated by the Directorate of Enforcement, Hyderabad Zonal Office | -Nil- | -Nil- |
| 56 | 117-KOTHAGUDEM | VENKATESWARA RAO VANAMA | FIR No.333/2017 PS Palvoncha Town, Palvoncha Bhadradri Kothagudem District CC.No:1206/2023(Crime No.333/2017) Hon'ble III Additional Judical Magistrate of First Class Court: Kothagudem | U/s.143,353,341,290,427 r/w149 IPC, Sec.3 of PDPP ACT The brief facts of the case are that on 09.08.2017 at 02:00 hrs the complainant Ch.Pavan Kumar S/o Narasimhcharyulu came to PS Paloncha and lodge a complaint, in which he state that on 08-08-2017 at 09:30hrs, whicle discharging duties at KTPS 5th & 6th Stage along with his staff meanwhile one Keshaboina Nageswaraa Rao, CL in KTPS plant committed sicide by consuming pesticide poison due to his personal problems. On 08-08-2017 From17:00hrsto 09.08.2017 at 01:00hrs the relatives of the deceased and the coworkers made agitation with the confederacy of one Ex-Minister Vanama Venkateshwara Rao and others by demanding the Management of KTPs are responsible for the death of the said deceased and also demanded Ex-gratia and one job to his relative in KTPS. The agitators obstructed duties of complainant and his staff. This case is postedto 09-01-2024 for issue of summons to accused. (Notice under Section 41(A) Cr.P.C. received by me on 27.06.2023) | -Nil- | -Nil- |
| 57 | 119-BHADRACHALAM | VENKATARAO TELLAM | 1.FIRNo.261/2018 P.S.Bhadrachalam. Case No.yet to be assigned Metropolitan Sessions Judge (Special Court for MLA,MP Election Offenses) Nampally, Hyderabad<br>2.314/2018 Police Station Bhadrachalam Case No.yet to be assigned Metropolitan Sessions Judge (Special Court for MLA,MP Election Offenses) Nampally, Hyderabad | 126 of RP Act 1951 U/s.188 IPC. Allegation of Violation of conducting public meetings during a period of forty-eight hours ending with an hour fixed for conclusion of poll and allegation of Disobedience to order duly promulgated by public servant.<br>U/s.188, 171-E of IPC Allegation of Disobedience to Order duly promulgated by public servant and distributing money to the voters. | -Nil- | -Nil- |

**Sd/- Signature of the Officer bearer of the Political Party**
**Name and Designation: SOMA BHARATH KUMAR**
**General Secretary**
**BHARAT RASHTRA SAMITHI**
**Telangana Bhavan, Road No.10,**
**Banjara Hills, Hyderabad-500 034.**



## శబరిమలకు 22 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం 22 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకొన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, పలు రైల్వే స్టేషన్ల నుంచి ఈ ప్రత్యేక రైళ్లు 22 నుంచి డిసెంబర్ 8 వరకు నడుస్తాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన టైంటేబుళ్లను సోమవారం రైల్వే అధికారులు విడుదల చేశారు. పూర్తి వివరాలను ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

**రెండు రైళ్లు పాక్షికంగా రద్దు**

తాండూరు–రాయచూర్ రైల్వే స్టేషన్ల మధ్య నడుస్తున్న రెండు రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్టు సోమవారం రైల్వే అధికారులు తెలిపారు. 20 నుంచి 26 వరకు ఈ స్టేషన్ల మధ్య రైళ్లు నడువవని వెల్లడించారు.

## ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూన్‌పై ఎన్‌ఐఏ కేసు

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఖలిస్థాన్ ఉగ్రవాది, ఎస్‌ఎఫ్‌జే (సిక్స్ ఫర్ జస్టిస్) నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) కేసు నమోదుచేసింది. ఎయిర్ ఇండియా విమాన ప్రయాణికులను బెదిరిస్తూ పన్నూన్ గత ఆదివారం ఓ వీడియో విడుదల చేశాడు. దీనికంటే ముందు.. సిక్కులు ఎవ్వరూ ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించరాదని, అలా చేస్తే వారి ప్రాణాలకు ముప్పు తప్పదని బెదిరిస్తూ నవంబర్ 4న ఓ వీడియోను విడుదల చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు నిలిపివేయాలని, నవంబర్ 19న న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మూసేయాలని భారత ప్రభుత్వానికి హెచ్చరికలు జారీచేశాడు. ఈనేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఐపీసీలో వివిధ సెక్షన్ల కింద పన్నూన్‌పై పలు కేసులు నమోదుచేసినట్టు ఎన్‌ఐఏ తాజాగా వెల్లడించింది. పన్నూన్ బెదిరింపుల నేపథ్యంలో..భారత్, కెనడా దేశాల్లో భద్రతా బలగాలను అప్రమత్తం చేశామని, హై అలర్ట్ జారీచేశామని ఎన్‌ఐఏ తెలిపింది.

## కర్ణాటక జేడీఎస్ అధ్యక్షుడిని నేనే: ఇబ్రహీం

బెంగళూరు: జనతా దళ్ (సెక్యులర్) పార్టీ నుంచి సస్పెండయిన సీఎం ఇబ్రహీం ఆ పార్టీ అధిష్ఠానానికి సవాల్‌గా మారారు. జేడీఎస్ కర్ణాటక విభాగానికి ఇప్పటికీ తానే అధ్యక్షుడినని ఆయన సోమవారం విలేకర్లకు చెప్పారు. జేడీఎస్ జాతీయ అధ్యక్షునిగా హెచ్‌డీ దేవెగౌడ కొనసాగుతారా? లేదా? అనే విషయం డిసెంబరు 9న తెలుస్తుందన్నారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై స్టే విధించాలని కోర్టును కోరుతానని చెప్పారు. ఎన్నికల కమిషన్‌కు కూడా ఓ లేఖను రాస్తానన్నారు. 'నేను ఇప్పటికీ దేవె గౌడకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు 90 ఏళ్లు. మీ కుమారుడి కోసం అలా చేయవద్దు (బీజేపీతో పొత్తు పెట్టుకోవద్దు). మీ జీవితంలో ఇప్పటి వరకు నిబద్ధతతో కట్టుబడిన సిద్ధాంతాలను త్యాగం చేయవద్దు' అని అన్నారు. జేడీఎస్ కర్ణాటక విభాగం అధ్యక్ష పదవి నుంచి ఇబ్రహీంను అక్టోబరు 19న దేవెగౌడ తొలగించారు. ఆ పదవిని తన కుమారుడు హెచ్‌డీ కుమారస్వామికి కట్టబెట్టారు. ఇబ్రహీం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ నవంబరు 17న జేడీఎస్ నుంచి సస్పెండ్ చేశారు.

## కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ ఏర్పాటు!

- **కేంద్రం ముసాయిదా బిల్లు**

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఫార్మసీ చట్టం–1948ను రద్దు చేస్తూ, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ ఫార్మసీ కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ కేంద్రం కొత్త చట్టం తీసుకురాబోతున్నది. దీనికి సంబంధించి వివిధ వర్గాల నుంచి సలహాలు, సూచనలు కోరుతూ 'నేషనల్ ఫార్మసీ కమిషన్, 2023' ముసాయిదా బిల్లును సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. ఫార్మసీ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచటం, దేశవ్యాప్తంగా సరిపడా ఫార్మసీ నిపుణుల్ని తయారుచేయటం, సమానమైన, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించటం, ఫార్మసీ నిపుణుల సేవలు పౌరులందరికీ అందుబాటులోకి తేవటం.. ముఖ్య ఉద్దేశాలుగా ముసాయిదా బిల్లులో కేంద్రం తెలిపింది. ఫార్మసీ రిజిస్టర్ నిర్వహణలో పారదర్శకత, ఫార్మసీ సేవల్లో అత్యున్నత నైతక ప్రమాణాలు తీసుకురావాల్సిన అవసరముందని ముసాయిదా బిల్లు పేర్కొన్నది.

## మహారాష్ట్రలో భూకంపం

- **హింగోళి జిల్లాలో తెల్లవారుజామున ఘటన**
- **రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 3.5గా నమోదు**


ముంబై, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలోని హింగోళి జిల్లాలో సోమవారం ఉదయం 5:09 నిమిషాలకు భూకంపం సంభవించింది. వస్మత్, ఔండా నాగ్ నాథ్ తాలూకాలోని 20, 25 గ్రామాల్లో భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 3.5గా నమోదైంది. హింగోళి జిల్లాలో గత 5, 6 సంవత్సరాలుగా భూగర్భంలో నుంచి చప్పుళ్లు రావడం, చిన్నగా భూమి అదరడం జరుగుతున్నది. జిల్లాలోని ఔండా నాగ్‌నాథ్ తాలూకాలో ఉన్న పింపళ్‌దరి, రాజ్‌దరి, సోన్‌వాడి, జామ్ గవ్హాణ్, ఆమ్‌దారి, పుల్‌దబా, అసోలా, కంజరా, టెంబుర్‌దరా, పుర్ ప్రాంతాలతోపాటు వస్మత్ తాలూకాలోని కుపటి, వాపటి పంగారా శిందే, కౌఠారి తదితర పరిసర గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున భూమి కంపించింది. అకస్మాత్తుగా దర్వాజా, కిటికీలు కొట్టుకోవడం మొదలైంది. ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో గ్రామస్థులు భయపడి బయటకు పరుగెత్తారు. పంగారా శిందే గ్రామం భూకంప కేంద్ర బిందువుగా అధికారులు చెప్తున్నారు. ప్రతి గ్రామంలో సర్వే చేసి, నివేదిక ఇవ్వాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## కరువు పీడిత గ్రామాల్లో రుణాలు మాఫీ చేయాలి

- **మహారాష్ట్ర కిసాన్ సభ అధ్యక్షుడు ఉమేశ్ దేశ్‌ముఖ్**

ముంబై, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం ప్రకటించిన కరువు పీడిత గ్రామాల రైతుల రుణాలను రీషెడ్యూల్ చేయకుండా పూర్తిగా మాఫీ చేయాలని కిసాన్ సభ అధ్యక్షుడు ఉమేశ్ దేశ్‌ముఖ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కిసాన్ సభ అధ్యక్షుడు ఉమేశ్ దేశ్‌ముఖ్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నవలే ముఖ్యమంత్రి ఏకనాథ్ శిందేకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని 36 జిల్లాల్లో 140 తాలుకాలు, 2,068 రెవెన్యూ గ్రామాలను సర్కార్ కరువు పీడిత గ్రామాలుగా ప్రకటించింది. కరువు పీడిత ప్రాంతాల్లో రుణాలు రీ షెడ్యూల్, పంట రుణాలు నిలుపుదల, వ్యవసాయ విద్యుత్తు బిల్లుల్లో 33.5 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది. కరువు ప్రాంతాల్లో పంటలు పూర్తిగా నష్టపోవడంతో రుణాలు రీ షెడ్యూల్ చేయకుండా మొత్తం రుణాలు మాఫీ చేయాలని కిసాన్ సభ కోరింది. వానకాలం పంటలు నష్టపోవడమే కాక భూమిలో తడి లేకపోవడం వలన యాసంగి సీజన్లోనూ పంటలు పండే ఆశ లేదని, దీంతో రైతులు, రైతు కూలీల జీవనం ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో మొత్తం రుణాలు మాఫీ, కరెంటు బిల్లుల మాఫీ చేయడంతోపాటు వారందరికి ప్రభుత్వం తరపున ప్రతి నెలా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్‌చేసింది. పంట భీమా కంపెనీలు రైతులకు ఇవ్వాల్సిన సొమ్ము వెంటనే చెల్లించాలని కోరింది. పీడిత ప్రాంతాల్లోని విద్యార్థుల ఫీజులు మొత్తం మాఫీ చేయాలని కోరింది.

## నానో ప్లాస్టిక్‌తో డిమెన్షియా, పార్కిన్సన్ ముప్పు



న్యూఢిల్లీ, నవంబర్ 20: మెదడులో సహజంగా ఉండే నిర్దిష్ట ప్రొటీన్ నానోప్లాస్టిక్‌తో అనుసంధానమై ప్రభావం చూపడం వల్ల పార్కిన్సన్, డిమెన్షియా ముప్పు పెరుగుతున్నట్టు ఒక అధ్యయనం తేల్చింది. సైన్స్ అడ్వాన్సెస్ జర్నల్‌లో ఈ అధ్యయనం ప్రచురితమైంది. 'ప్రపంచంలో వేగంగా పెరుగుతున్న పార్కిన్సన్ వ్యాధికి పర్యావరణ అంశాలు కారణం. అయితే వాటిలో చాలా వాటిని గుర్తించలేకపోతున్నాం' అని డ్యూక్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ అండ్రూ వెస్ట్ తెలిపారు. సరిగా విచ్ఛిన్నం చేయని ప్లాస్టిక్‌లు చిన్న చిన్న ముక్కలుగా విరిగిపోయి నీళ్లు, ఆహారంలో కలిసిపోతున్నాయి. తాజా అధ్యయనంలో ఈ ముక్కలను పెద్దవాళ్ల రక్తంలో గుర్తించారు. ఈ ప్లాస్టిక్‌ల సూక్ష్మ అణువులు మెదడులోని ప్రొటీన్‌తో కలిసిపోయినట్టు పరిశోధకులు వెల్లడించారు.

## పాక్ నుంచి స్వదేశానికి 4 లక్షల మంది అఫ్గాన్లు

ఇస్లామాబాద్: అఫ్గానిస్థాన్ నుంచి వలస వచ్చినవారిపై పాకిస్థాన్ కొరడా ఝుళిపిస్తున్నది. ఎటువంటి పత్రాలు లేకుండా నివసిస్తున్న వారిని దేశం నుంచి పంపించివేస్తున్నది. పాకిస్థాన్ అధికారులు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం 4 లక్షల మందికిపైగా అక్రమ వలసదారులు తిరిగి అఫ్గానిస్థాన్ వెళ్లిపోయారు. ఈ సంఖ్యను అఫ్గాన్ అధికారులు కూడా ధ్రువీకరించారు. పాక్ నుంచి తిరిగి వస్తున్నవారిలో అత్యధికులు తోర్ఖామ్, స్పిన్ బోల్డాక్ గుండా తమ దేశానికి చేరుకుంటున్నారని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ చెప్పారు. ఇదిలావుండగా, శరణార్థులుగా నమోదు చేసుకున్న 14 లక్షల మంది అఫ్గాన్లు ఆందోళన చెందనక్కర్లేదని పాకిస్థాన్ ప్రకటించింది. దాదాపు 17 లక్షల మంది చట్టవిరుద్ధంగా పాక్‌లో ఉంటున్నట్లు అంచనా. వీరందరూ అక్టోబరు 31లోగా తిరిగి అఫ్గాన్‌కు వెళ్లిపోవాలని పాక్ ఇదివరకే ఆదేశించింది.